# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

గురువారం 31 జూలై 2025 పేజీలు 8








# విచారణ జాడలేదు..? సీసీరోడ్డు ఆగలేదు..!

- బౌరంపేట్ సర్వే నెం.166 ప్రభుత్వ భూమిలో సీసీరోడ్డు నిర్మాణం మొదటి విడత షురూ..!
- అక్రమ రోడ్డు నిర్మాణానికి స్కెచ్‌వేసి రంగంలోకి దిగిన "రెవెన్యూ-మున్సిపల్"..
- గుట్టు చప్పుడు కాకుండా "రక్తి కట్టించిన" అధికారుల "హైడ్రామా"..!
- నిబంధనలు విస్మరించి..! విధులు తాకట్టు పెట్టి..! జిల్లా అధికారులూ భాగస్తులేనా..?
- కమిషనర్ సర్వేకి లేఖ..! తహశీల్దార్ "నో చెప్పకుండా" సర్వేచేసి స్కెచ్‌ప్లాన్ జారీ..
- అక్రమ రోడ్డుకు చక్రం తిప్పిన ఓ రోడ్డుసైడ్ ఇసుక వ్యాపారి..
- ప్రభుత్వ అసైన్డ్ భూమి ఎవరి తాతల సొత్తుగా అప్పగిస్తున్నారని విమర్శలు..?
- ఎంపీ ఎన్నికల్లో యూత్ విభాగంతో సాన్నిహిత్యం పెంచుకున్నాడట..?
- సీఎం అయ్యాక సీఎంవోను ఉపయోగించు కున్నాడట "వాట్ ఏన్ ఐడియా సర్‌జీ..?
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాడు ఆ నేతలపై.. కాంగ్రెస్ వర్గీయులు దుమ్మెత్తి పోశారు..
- ఈ ప్రభుత్వంలో కాంగ్రెస్ వర్గీయులు సీఎంవో సిఫార్సుల పేరిట రూ.100 కోట్లకు ఎసరు..?

## విచారణ విశ్రాంతి తీసుకుంటుంటే..! కబ్జా దారులు సీసీరోడ్డు వేసుకుంటున్నారు..!

డూప్లెక్స్ హౌస్‌ల వెంచర్‌కి డెవలప్‌మెంట్‌కు భూములు ఇచ్చి ఎనిమిదేళ్ళు నిరీక్షించారు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో..! చక్రం తిప్పిన కబ్జాదారుల "పప్పులు ఏమి ఉడకలేదు" వెంచర్ నిర్మాణానికి, 40 ఫీట్ల రోడ్డు లేకుండా..! ఉన్న 10 ఫీట్ల బండ్ల దారికి హెచ్‌ఎండిఏ అనుమతులు లభించే ప్రసక్తేలేదు.. ఈ నేపథ్యంలో పలువురు బిల్డర్‌లు, కూడా మారారట..! మిడి మిడి జ్ఞానంతో కొందరు కరెప్షన్ అధికారులు, అవగాహనా రాహిత్యంతో..! ఇచ్చిన ఉచిత సలహాలతో అక్రమ సీసీరోడ్డు నిర్మాణానికి రంగం సిద్దం చేశారు.. రైతుల మాటున, 40 ఫీట్ల రోడ్డు విస్తరణకు ముహూర్తం ఖరారు చేశారు..? ఓశుభ సాయంత్ర వేళ, గెస్ట్‌హౌస్‌లో మాటా మంతి, బేరసారాలతో భారీ మొత్తంలో బేరం కుదుర్చుకున్నారని సమాచారం..? ఈ వ్యవహారంలో జిల్లా స్థాయి అధికారులు సైతం భాగస్వామ్యం ఉన్నట్టు తెలుస్తోంది.. కబ్జాదారులను కట్టడి చేయాల్సిన అధికార యంత్రాంగమే, కాంప్రమైజ్ అయితే..? ప్రభుత్వ అస్తులకు రక్షణేది..? ప్రజలకు దిక్కేది..? అప్పుడు బీఆర్ఎస్..! ఇప్పుడు కాంగ్రెస్..! ఆ తర్వాత మరొకరు..! ప్రభుత్వాలు మారినా పాలకుల ఉద్దేశం ఒక్కటేనని, తేటతెల్లం చేస్తోంది.. "దోచుకోవడం-దాచుకోవడం.." పద్దతిని అవలంబించి, అధికారంలో ఉన్నామని విర్రవీగిని పాలకులు ఏదో ఒకరోజు శ్రీకృష్ణ జన్మస్థానం సందర్శించక తప్పదు..! మాజీ ముఖ్యమంత్రి, కేంద్రమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ జైలు జీవితం తెలియనిది కాదు..! ఇప్పుడు కొందరు అనుభవిస్తున్నారు.. తదుపరి మరికొందరు.. అంటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జూలై 30:

-2లో



బౌరంపేట్ రింగ్‌రోడ్డు సమీపంలో అక్రమ సీసీరోడ్డు నిర్మాణం..



బడా నిర్మాణ సంస్థలకు, వక్రమార్గంలో ఈ సీసీరోడ్డు..

# మహిళల్లో పేదరిక నిర్మూలనకు సెర్ప్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం




హైదరాబాద్ పెన్ పవర్:బుధవారం ( జులై 30 ) ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం నాంపల్లి లోని ఫ్యాప్సి భవన్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సీతక్క సభలో మా ట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళల్లో ఉండే పేదరి కం నిర్మూలించేం దుకు సెర్ప్ ద్వారా ఎన్నో

-3లో

# గొర్రెల కుంభకోణంలో రంగంలోకి ఈడీ


- రూ.700 కోట్ల మళ్లింపుపై ఆరా
- గ్రేటర్ హైదరాబాద్‌లో 8 చోట్ల ఏకకాలంలో సోదాలు
- తలసాని మాజీ ఓఎస్డీ కల్యాణ్‌కుమార్ విచారణ



హైదరాబాద్ పెన్ పవర్: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన గొర్రెల పంపిణీ పథకం కుంభకోణంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) గ్రేటర్ హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో బుధవారం సోదాలు నిర్వహించింది. పశుసంవర్ధకశాఖ మాజీ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్‌కు

-3లో

# విచారణ జాడలేదు..? సీసీరోడ్డు ఆగలేదు..!



B/689/2025

DUNDIGAL MUNICIPALITY – MEDCHAL-MALKAJGIRI DISTRICT

Office of the Municipal Commissioner,
Dundigal Municipality,
Dundigal-Gandimaisamma Mandal,
Medchal-Malkajgiri District.

To,
The Tahsildar,
Dundigal-Gandimaisamma Mandal,
Medchal-Malkajgiri District,
HYDERABAD – 500 043.

Sir,

Lr No.93/DM/TPS/MMD/2025, dated 23-06-2025.

Sub: Dundigal Municipality – Town Planning Section – request you to mark the alignment of 40-0" road on ground position and give the sketch map with Geo Coordinates under Survey Nos. 156, 166/3, 166/1, 147, 146, 166/1 situated at Bowrampet Village, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District – Regarding.

<><><>

With reference to the subject cited it is to inform you that this office has requesting you to mark the alignment of 40-0" road on ground position and give the sketch map with Geo Coordinates under Survey Nos. 156, 166/3, 166/1, 147, 146, 166/1 situated at Bowrampet Village, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District.

As such, you are request you to mark the alignment of 40-0" road on ground position and give the sketch map with Geo Coordinates under Survey Nos. 156, 166/3, 166/1, 147, 146, 166/1 situated at Bowrampet Village, Dundigal-Gandimaisamma Mandal, Medchal-Malkajgiri District or not so as to take a decision over the issuance of said Survey Numbers.

Yours faithfully,

COMMISSIONER
Dundigal Municipality

Copy Enclosure: Sketch map Drawing.

దుండిగల్ తహశీల్దార్‌కి.. మున్సిపల్ కమిషనర్ లేఖ.. ఏ చట్ట ప్రకారం..?

## విచారణ నివేదిక జాడలేదు..? సీసీరోడ్డు పనులు ఆగలేదు..

అధికారుల ఉద్దేశం ఒకటైతే..! మరొకటి ఎలా సాధ్యం అవుతుందని..? పలువురు ఎద్దేవా చేస్తున్నారు.. బౌరంపేట్ సర్వే నెం.166 ప్రభుత్వ భూమి మీదుగా, వెంచర్ నిర్వాహకులకు "హెచ్ఎండిఏ" అనుమతులు పొందటానికి పిల్లి మొగ్గలు వేస్తున్నారు.. వ్యవసాయం చేసేవాళ్ళని రైతులు అంటారు.. డూప్లెక్స్‌ల నిర్మాణాల వెంచర్ డెవలప్మెంట్‌కి భూములు ఇచ్చిన వారిని ఏమంటారు..? బిల్డర్‌లు అవుతారా..? రైతులు అవుతారా..? ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు..! అక్రమ సీసీరోడ్డు విచారణ తేలకముందే.. యధేచ్ఛగా రోడ్డు నిర్మాణం.. చేపట్టడం,గమనార్హం.. మరోవైపు విశ్రాంతిలో ఉన్న, విచారణ ముగిసేది లేదు..? చర్యలు తీసుకునేది లేదు..? అనే విమర్శలు వస్తున్నాయి.. విచారణ ముగియక ముందే.. సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయి..



అక్రమ సీసీరోడ్డు కోసం, పర్యావరణానికి విఘాతం.. ప్రకృతి విధ్వంసం..



**బౌరంపేట్ సర్వే నెంబర్ 166 ప్రభుత్వ భూమి ఆక్రమణతో అక్రమ సీసీరోడ్డు నిర్మాణం మొదలుకుని, దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ నాయక్..!దుండిగల్ గండిమైసమ్మ తహశీల్దార్ మతీన్..! ఇద్దరు అధికారుల అభిమాన సీసీరోడ్డు ఎట్టకేలకు సీసీరోడ్డు మొదటి విడత రోడ్డు ముగిసి, "క్యూరింగ్ ప్రక్రియ" షురూ అయింది.. విచారణ చేపట్టిన అధికారి నివేదిక సంగతి దేవుడెరుగు.. ఈలోపు 40 ఫీట్ల దారికి రిబ్బన్ కటింగ్‌తో ప్రారంభం కూడా అయ్యేటట్లు ఉందని అక్రమ సీసీరోడ్డు నిర్మాణంతో స్పష్టమవుతుంది.. మరోవైపు కబ్జాదారుల "ప్లాన్-బి" కూడా మొదలైంది.. అది ఏంటనే కదా ఆత్రుత..! అక్రమార్కుల సీసీరోడ్డుకు టిజిఐఐసి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట.. పత్రికలు నిజం రాస్తే తప్పుబడతారు కానీ..! టిజిఐఐసి పర్మిషన్ దేనికి..? తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్‌కి, సర్వే నెం.166 ప్రభుత్వ భూమిని..! కేటాయించిందో లేదో కానీ..! జరుగుతున్న అక్రమ సీసీరోడ్డుకి టిజిఐఐసి అనుమతి ఇచ్చిందా..? రింగ్‌రోడ్డు లోపల టిజిఐఐసికి స్థల కేటాయింపు సాధ్యమేనా..? అంటూ చర్చనీయాంశంగా మారింది..**

- మొదటి పేజి తరువాయి

మేడ్చల్ జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం, బౌరంపేట్ గ్రామ సర్వే నెంబర్ 166 ప్రభుత్వ భూమిలో..! రైతుల మాటున 40 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు.. మేడ్చల్ జిల్లాలోనే చర్చనీయాంశంగా మారింది.. హెచ్ఎండిఏ, లోకల్‌బాడీ నిర్ణయాలతో పనిలేకుండా దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సీసీరోడ్డుకి సర్వే నిర్వహించి స్కెచ్‌ప్లాన్ ఇవ్వాలని, తహశీల్దార్‌కి లేఖరాయం..! రెవెన్యూ ఉన్నతాధికారులకు, జిల్లా కలెక్టర్‌కి సమాచారం ఇవ్వకుండానే, తహశీల్దార్ సొంత నిర్ణయంతో.. సర్వే నిర్వహించి స్కెచ్‌ప్లాన్ దుండిగల్ కమిషనర్‌కి అందజేయడం..! ఇందులో

### వ్యవసాయ బోరు బావిని, రోడ్డులోనే కలిపేసిన ఘనులు..

హెచ్ఎండిఏ నోట్‌ఫైల్ ఉందని మున్సిపల్ కమిషనర్, ప్రశ్నించిన మీడియాను నమ్మబలకడం..? మీరు కొంచెం సహకరించండి..! పైనుండి ఏమైనా ఒత్తిడి వస్తే నేను చూసుకుంటా..! సదరు ఇసుక వ్యాపారి అధికారులకి హామీ ఇచ్చాడట..! ఈ ప్రభుత్వ భూమి కబ్జా వ్యవహారాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళగా..! స్థానిక అధికారుల గూడుపుఠాణి తెలియక చర్యలకు ఆదేశాలు కూడా జారిచేశారు పాపం..! సారు నిస్వార్థంగా వ్యవహరించినా..! కబ్జాదారుడు పైనుండి ఒత్తిడిని తానే చూసుకుంటాని "సినీ పక్కీలో" ఇచ్చిన హామీ ప్రకారం తహశీల్దార్ చర్యల సాయంత్రం "సీఎంవో ఆఫీస్" నుండి అధికారుల అందరికి ఫోన్‌లు వెళ్ళాయట.. సంబంధిత ఫోన్ కాల్స్ ప్రభుత్వ భూమిని కాపాడమని ఆదేశిస్తే గౌరవంగా ఉండేది.. కానీ ఓ యువ కాంగ్రెస్ నాయకుని కళ్ళలో ఆనందం చూడాలని, అధికారుల చర్యలకు అడ్డు పడటంలో ఆంతర్యం..?



అక్రమ రోడ్డుకు సర్వే స్కెచ్‌ప్లాన్ ఇచ్చిన తహశీల్దార్, కూల్చివేతలు..





కమిషనర్ లేఖ, తహశీల్దార్ ఆదేశం, సర్వే చేస్తున్న సర్వేయర్.. నాటి ఫోటో..



వార్తలు వస్తే ఏంటి..? అధికారుల అండ ఉందిగా..

## నేడు డయల్ యువర్ డిఎం




**ఎల్బీనగర్ పెన్ పవర్ జూలై 30:** మిదాని డిపో పరిధిలోని ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలపై డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని గురువారం ఉదయం 11 నుండి 12గంటల వరకు నిర్వహిస్తామని డిపో మేనేజర్ విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. డయల్ యువర్ డిఎం కార్యక్రమంలో తమ సమస్యలను తెలిపే ప్రయాణికులు ఫోన్ నెంబర్ 9959226139 లో సంప్రదించాలని ఆయన కోరారు.

## కుత్బుల్లాపూర్‌లో ముగ్గురు బైక్ దొంగలు అరెస్ట్..6బైకులు స్వాధీనం



**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ లో బైక్ చోరీలకు పాల్పడుతున్న కేటుగాళ్లను పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పోలీసులు అరెస్ట్ చేశారు. బైక్ చోరీకి గురైందని ఓ వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు.. టెక్నాలజీ సాయంతో బైక్ దొంగల ఆట కట్టించారు. వారి నుంచి దొంగిలించిన బైకులను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే..

పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బైకుల దొంగతనం చేస్తున్న ముగ్గురు నిందితులను పోలీసులు బుధవారం (జూలై30) అరెస్ట్ చేశారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం..జూలై 26న సుభాష్ నగర్ కుచెందినరాకేష్ ఫతరాం అనే వ్యక్తి బైక్ చోరీకి గురైంది. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు టెక్నాలజీ సాయంతో ఇవాళ ముగ్గురు నిందితులు మహ్మద్ గౌస్, నవీద్ అబ్దుల్, విజయ్ దుర్గం లను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి ఆరు బైకులను స్వాధీనం చేసుకున్నారు.

ఈ ముగ్గురు నిందితులనుంచి దొంగిలించిన బైకులను కొనుగోలు చేసి వాటిని విక్రయిస్తున్న మరో ముగ్గురికి నోటీసులు ఇచ్చారు పోలీసులు. అరెస్టయిన నిందితులపై పలు బైక్ చోరీ కేసులు ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

# మహిళల్లో పేదరిక నిర్మూలనకు సెర్ప్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం

- మొదటి పేజి తరువాయి

కార్యక్రమాలను చేపట్టామని అన్నారు.మానవ అక్రమ రవాణాను నిరోధించే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మానవ అక్రమ రవాణాను అడ్డుకుంటున్న ప్రజ్వల ఫౌండేషన్ చైర్మన్ సునీత కృష్ణన్ కు అభినందనలు తెలుపుతున్నానని అన్నారు.

సునీత కృష్ణ న్ 32 వేల మంది అమ్మాయిలు మహిళలని వ్యభిచార కుపం నుంచి విముక్తి కల్పించారని.. ఆమె బాటలో అమ్మాయిలు మహిళల కోసం పనిచేస్తున్న ఆరుగురు ప్రముఖులను ఈరోజు సన్మానించుకున్నామని అన్నారు సీతక్క. మానవ అక్రమ రవాణా వెనుక పెద్ద ముఠా ఉంటుందని.. ఆ ముఠా గురించి మాట్లాడాలంటే సామాన్యులు భయపడతారని అన్నారు. అలాంటిది ప్రాణాలకు తెగించి మానవ అక్రమ ముఠా పై

పోరాటం చేస్తున్న ప్రజ్వల అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు సీతక్క. మహిళల శరీరాలతో వ్యాపారం చేసి దుర్మార్గులు సమాజంలో ఉన్నారని.. వీళ్ళతో వ్యాపారం చేసి ఆస్తులు కూడ పెట్టే వారికి తల్లి అక్కా చెల్లెలు లేరా అని ప్రశ్నించారు. ఇంట్లో మహిళలను పెట్టుకుని, ఇతర మహిళలతో వ్యాపారాలు చేయడం సిగ్గుచేటని.. మహిళా భద్రత కోసం మా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు సీతక్క. వేల కోట్ల మేర బ్యాంకులో నుంచి రుణ సదుపాయం కల్పించామని.. వారి వడ్డీలను కూడా బ్యాంకులకు ప్రభుత్వమే చెల్లిస్తుందని అన్నారు. మహిళా సంఘ సభ్యురాళ్లకి 10 లక్షల ప్రమాద బీమా, రెండు లక్షల లోన్ బీమా అమలు చేస్తున్నామని.. మహిళా స్వయం సహాయక సంఘం అంటే కేవలం ఆర్థిక స్వావలంబనే కాదు.. అది మహిళల్లో సామాజిక భద్రతను, మానసిక ధైర్యాన్ని కలిగిస్తోందని అన్నారు సీతక్క.

మానవ అక్రమ రవాణాపై సమిష్టి పోరాటం చేయడం ద్వారా ఆ భూతాన్ని అంతం చేయవచ్చని.. అన్ని విద్యాసంస్థల్లో లైంగిక వేధింపులు, మానవ అక్రమ రవాణా పై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని.. శిక్షతోపాటు శిక్షణ ఇవ్వడం ద్వారా మహిళల పై నేరాలను అరికట్టవచ్చని అన్నారు సీతక్క.

# గొర్రెల కుంభకోణంలో రంగంలోకి ఈడీ

- మొదటి పేజి తరువాయి

గతంలో ఓఎస్డీగా పనిచేసిన గుండమరాజు కల్యాణ్‌కుమార్.. రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సమాఖ్య పూర్వ ఎండీ సబావత్ రాంచందర్‌నాయక్.. లొలొన కంపెనీ నిర్వాహకులు మొయిదుద్దీన్, ఇక్రముద్దీన్ తదితర నిందితుల ఇళ్లు, కార్యాలయాల్లో 8 చోట్ల ఈడీ బృందాలు ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నాయి. సోదాల అనంతరం కల్యాణ్‌కుమార్‌ను ఈడీ కార్యాలయానికి తరలించి విచారించారు. సొంత కారులో కార్యాలయానికి వెళ్లిన కల్యాణ్‌కుమార్ రాత్రి వరకు అక్కడే ఉన్నారు. గొర్రెల పంపిణీ పేరిట రూ.2.01 కోట్ల మేర నిధులను పక్కదారి పట్టించినట్లు తొలుత గచ్చిబౌలి పోలీసులకు గతేడాది వచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదైంది. అనంతరం కేసును ఏసీబీ దర్యాప్తు చేసింది. రాంచందర్‌నాయక్, కల్యాణ్‌కుమార్ సహా మొత్తం 17 మందిని అరెస్ట్ చేసింది. ఈ జాబితాలో పలువురు పశుసంవర్ధకశాఖ అధికారులున్నారు. దళారులుగా వ్యవహరించిన మొయిదుద్దీన్, ఇక్రముద్దీన్ విదేశాలకు పారిపోయారు. ఈ కేసు ఆధారంగా ఈడీ గతేడాది ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్(ఈసీఐఆర్) నమోదు చేసింది. గతేడాది జూన్‌లో సమాఖ్య ఎండీకి లేఖ రాసి సమాచారం సేకరించింది. ఆ తర్వాత ఈడీ కేసులో ఎలాంటి పురోగతి కనిపించలేదు. తాజాగా ఏడాది అనంతరం సోదాలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**7 జిల్లాల్లోనే రూ.253 కోట్లు స్వాహా**

2017 నుంచి గొర్రెల పంపిణీని ప్రారంభించారు. భారాస ప్రభుత్వ హయాంలో రెండు విడతలుగా సుమారు 4.25 లక్షల యూనిట్లను పంపిణీ చేసినట్లు చూపించారు. ఇందుకోసం దాదాపు రూ.4 వేల కోట్లు మంజూరు చేశారు. అయితే కొన్ని యూనిట్లనే పంపిణీ చేసి... ఎక్కువ కొన్నట్లు చూపడం ద్వారా పెద్దఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయి.

అధికారులతోపాటు దళారులు వాటాలు పంచుకుని రూ.కోట్ల సొమ్ము స్వాహా చేశారు. ఇదే అంశాన్ని కాగ్ సైతం ప్రస్తావించింది. బైకులపై గొర్రెలను తరలించినట్లు లెక్కచూపి నిధులు కొట్టేసినట్లు తేల్చింది. అప్పట్లో ఏడు జిల్లాల్లో నిర్వహించిన తనిఖీల్లోనే సుమారు రూ.253 కోట్ల మేర నిధులను స్వాహా చేసినట్లు కాగ్ గుర్తించింది.

# జీఎస్ఎల్వీ-ఎఫ్16 సక్సెస్.. భారత అంతరిక్ష పరిశోధన చరిత్రలో మైలురాయి



**హైదరాబాద్ పెన్ పవర్:**జీఎస్ఎల్వీ-ఎఫ్ 16 రాకెట్ ప్రయోగం సక్సెస్ అయింది. ఈ చారిత్రక ప్రయోగం ద్వారా నిసార్ ( ఉపగ్రహాన్ని అంతరిక్ష కక్ష్యలో ప్రవేశపెట్టారు. ఈ సక్సెస్ పై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ శాస్త్రవేత్తల కృషికి నిదర్శమన్నారు. నిసార్ మిషన్ విజయవంతం కావడంపై ఇస్రో బృందాన్ని హృదయపూర్వకంగా అభినందించారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ ప్రయోగం భారత అంతరిక్ష పరిశోధన చరిత్రలో ఒక మైలురాయిగా నిలుస్తుందన్నారు. అంతర్జాతీయ సహకారంతో నాసా-ఇస్రో సంయుక్తంగా చేపట్టిన ఈ ఎర్త్ అబ్జర్వేషన్ మిషన్ శాస్త్రీయ పురోగతికి నిదర్శనం అన్నారు సీఎం రేవంత్ రెడ్డి. నిసార్ (NASA-ISRO Synthetic Aperture Radar) ఉపగ్రహం భూమి వాతావరణం, వనరుల పరిశీలన, విపత్తు నిర్వహణ ,శాస్త్రీయ అధ్యయనాలలో కీలక పాత్ర పోషించనుంది. ఈ మిషన్ ఇస్రో ,నాసా మధ్య అంతర్జాతీయ సహకారాన్ని మరింత బలోపేతం చేస్తుంది. భారతీయ శాస్త్రవేత్తలు సాధించిన ఈ ఘనత దేశానికి గర్వకారణమని, వారి అంకితభావం యువతకు స్ఫూర్తిదాయకమని సీఎం కొనియాడారు. ఈ విజయం భారతదేశ అంతరిక్ష పరిశోధనలో కొత్త అధ్యాయాన్ని లిఖిస్తుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. శాస్త్రీయ ఆవిష్కరణలలో భారత్‌ను మరింత ముందుకు తీసుకెళ్తుందన్నారు. ఈ సందర్భంగా ఇస్రో శాస్త్రవేత్తలకు, ఇతర సహకారులకు సీఎం శుభాకాంక్షలు తెలియజేశారు.

# బొగ్గు గనులు మూసేసిన ప్రాంతాల్లో అక్కడి ప్రజల జీవనోపాధికి ఏం చర్యలు చేపడుతున్నారు..?

- జస్ట్ ట్రాన్సిషన్ పనితీరును మెరుగుపరచడానికి తీసుకున్న చర్యలేంటి?
- పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల వివరాలు తెలపండి..?
- జాతీయ ఆహార భద్రతా చట్టం అమలు తీరు, రేషన్ కార్డుల జారీ పురోగతి చెప్పండి..?
- లోక్ సభలో మూడు ప్రశ్నలు అడిగిన ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి
- లిఖితపూర్వక సమాధానాలిచ్చిన కేంద్ర మంత్రులు



**హైదరాబాద్ పెన్ పవర్:** బొగ్గు గనులు మూసేసిన ప్రాంతాల్లో అక్కడ నివసిస్తున్న ప్రజల జీవనోపాధికి ఏం చర్యలు చేపడుతున్నారు..? అని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా బుధవారం.. మూడు ప్రశ్నలు అడిగారు. బొగ్గు గనులకు సంబంధించి జస్ట్ ట్రాన్సిషన్ పనితీరును మెరుగుపరచడానికి తీసుకున్న చర్యలు, మరో రెండు ప్రశ్నల్లో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల వివరాలు, జాతీయ ఆహార భద్రతా చట్టం అమలు తీరు, రేషన్ కార్డుల జారీ వివరాలు కోరారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖల మంత్రి జి. కిషన్ రెడ్డి, విద్యుత్, కొత్త పునరుత్పాదక ఇంధనం శాఖల సహాయ మంత్రి శ్రీపాద్ యశో నాయక్, కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ శాఖల సహాయ మంత్రి నిముబెన్ జయంతిభాయ్ బాంభణియా లు లిఖితపూర్వక సమాధానాలు ఇచ్చారు.

ఈ ఏడాది జనవరి 31న జారీ చేసిన మైనింగ్ ప్లాన్ మరియు గనుల మూసివేత మార్గదర్శకాల ప్రకారం.. ప్రభావిత కుటుంబాల కోసం పునరావాసం చర్యలు చేపడుతున్నామని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. కార్మికులు, సంఘాలు మరియు పర్యావరణం పై ప్రతికూల ప్రభావాలు తగ్గించే ట్రాన్సిషన్ విధానాన్ని సమర్థంగా నిర్వహిస్తున్నామన్నారు.

నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలు, వృత్తి శిక్షణల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి ముందుకెళు _న్నట్లు చెప్పారు. గనుల పర్యాటక ప్రదేశాల వృద్ధి, సౌర ప్రాజెక్టుల స్థాపన, ఖాళీ గనుల్లో చేపల పెంపకం, కోల్ – నీర్ ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు.

పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల వివరాలను.. కేంద్ర సహాయ మంత్రి శ్రీపాద్ యశో నాయక్ తెలుపుతూ... పునరుత్పాదక ఇంధన అమలు సంస్థలు ( ఆర్ఈ ఐఏఎస్ ) జారీ చేసిన టెండర్లకు సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ( ఎస్ఈసీఐ ), ఎన్టిపిసి తదితర సంస్థలతో కలుపుకుని..ఈ ఏడాది జూన్ 30వ తేదీ నాటికి 43,922 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యం కలిగి ఉన్నట్లు చెప్పారు. విద్యుత్ అమ్మకపు ఒప్పందా ( పిఎస్ఏఎస్ )లను కేంద్రం వేగవంతం చేసిందని, సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి పెంచేందుకు వెడ్డింగ్ మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు.

జాతీయ ఆహార భద్రత చట్టం అమలు తీరుపై కేంద్ర సహాయ మంత్రి నిముబెన్ జయంతిభాయ్ బాంభ ణియా లిఖితపూర్వక సమాధానం ఇస్తూ..గ్రామీణ ప్రాంతాల్లో 75 శాతం, పట్టణ ప్రాంతాల్లో 50 శాతం వరకు జనాభా ఆహార అవసరాలను తీర్చడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం 81.35 కోట్ల మంది లబ్ధిదారులు ఉన్నట్లు పేర్కొన్నారు. అత్యంత పేదల కుటుంబాలకు నెలకు 35 కిలోల ఆహార సరుకులు సరఫరా చేస్తున్నామని, డిజిటలైజేషన్, ఆధార్ సీడింగ్, నకిలీల గుర్తింపు, లబ్ధిదారుల మరణాలు, వలసల కారణంగా.. 5.87 కోట్ల రేషన్ కార్డులను తొలగించినట్లు వివరించారు.

# బిచ్చగాళ్ల “వీర్యం”, అడ్డాకూలీల “అండం” అని వార్త పత్రికల్లో వచ్చిన విషయంపై లోతుగా విచారణ జరించాలనిWHRPC ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

**హైదరాబాద్ పెన్ పవర్:**వివరాల్లోకి వెళ్ళితే కొన్ని వార్త పత్రికల్లో వచ్చిన బిచ్చగాళ్ల “వీర్యం”, అడ్డాకూలీల “అండం” అనే వార్తపై తీవ్రంగా స్పందించిన వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ ఉపాధ్యక్షులు డా పీటర్ నాయక్ లకావత్.

ఈ నేపథ్యంలో బిచ్చగాళ్ల “వీర్యం”, అడ్డాకూలీల “అండం” అనేది సృష్టికి చట్టానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఒక ఆసాంఘిక కార్యక్రమంగా భావించి బాధపడుతున్నామని, ఇది మానవత్వానికి మాయని మచ్చ అని వారు పేర్కొన్నారు. దీనిపై వెంటనే ప్రభుత్వం స్పందించి లోతుగా విచారణ జరిపి నేరస్థులపై వారు ఎంతటి వారైన విడిచిపెట్టే ప్రసక్తే లేదు చాలా కఠినంగా చర్యలు తీసుకుంటూ వైద్య రంగంలో ఎవరైన ఇందులో ఉన్నారేమో పరిశీలించి సంబంధిత హాస్పిటల్స్ మూసివేయాలని

వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ జాతీయ ఉపాధ్యక్షుడు డా. పీటర్ నాయక్ పోలీసులను కోరారు.

హైదరాబాద్ నగరంలో వెలుగుచూసిన ఈ అసహ్యకరమైన, మానవతా విరుద్ధమైన “వీర్యం, అండాల సేకరణ” వ్యాపారంపై డా. పీటర్ నాయక్ లకావత్, జాతీయ ఉపాధ్యక్షుడు ౦ వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ తీవ్రంగా ఖండించారు.

“ఇది శరీర దందా కన్నా ప్రమాదకరమైన మానవ హక్కుల దుర్వినియోగం. మానవ శరీరాన్ని వస్తువుగా మలచే సంస్కృతి ఈ దేశంలో ఎప్పటికీ తట్టుకోబడదు. పేదలను ఆర్థిక అవసరాల పేరుతో వాడుకుని వారి మనోబలాన్ని దెబ్బతీసే ఈ దారుణాలకు నేను తీవ్రంగా విరోధిస్తున్నాను. ఇది నేరం మాత్రమే కాదు ౦ మానవ విలువలపై ఉగ్రదాడి,” అని డా. పీటర్ నాయక్ పేర్కొన్నారు.

ఈ వ్యవహారంలో బిచ్చగాళ్లు, రోజువారీ కూలీలు, చదువు లేని పేద ప్రజలను మభ్యపెట్టి వారి శరీర భాగాలను అసహ్యకరమైన లాభాల కోసం వాడుకోవడం మానవ హక్కుల చట్టాలకు స్పష్టమైన అవమానం అని ఆయన అన్నారు.

**ముఖ్య డిమాండ్లు:**

1. ఈ నేరానికి పాల్పడిన వారిపై కఠినమైన శిక్షలు విధించాలి.
2. ఇలాంటి క్లినిక్స్‌పై సర్వే నిర్వహించి, అనుమతులు రద్దు చేయాలి.
3. బాధితుల పట్ల న్యాయం జరిగేలా పునరావాసం మరియు కౌన్సిలింగ్ కల్పించాలి.
4. సమాజాన్ని అవగాహనతో చైతన్యవంతం చేయడానికి ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు ప్రారంభించాలి.

సందేశం: “మానవ హక్కులు అమ్మకానికి లేవు. పేదల దేహాలను వాడుకోవడం ఇకనైనా ఆపాలి. మనిషి విలువను అర్థం చేసుకోవాల్సిన సమయం ఇది.”

ఈ సందర్భంగా డా. పీటర్ నాయక్ సంబంధిత ప్రభుత్వ శాఖలు, పోలీస్ విభాగాలు, మరియు సామాజిక సంస్థలకు ఈ వ్యవహారాన్ని అత్యంత ప్రాధాన్యతతో పరిగణించాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు.

# సినిమా ప్రమోషన్ చేస్తే తప్పేంటి: మంత్రి నాదెండ్ల మనోహర్

**హైదరాబాద్ పెన్ పవర్:** జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ కాబట్టే హరిహర వీరమల్లు సినిమాను తాము ప్రమోట్ చేస్తామని.. అది తమ బాధ్యతని మంత్రి నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. తమ సినిమాలను తాము ప్రమోట్ చేయకుండా.. వారి సినిమాలను ప్రమోట్ చేస్తామా? అని ప్రశ్నించారు. సినిమాకు ప్రమోషన్ చేస్తే తప్పేంటని నిలదీశారు. తమ సినిమాని తాము ప్రమోషన్ చేసుకుంటామని స్పష్టం చేశారు. సినిమా ప్రమోషన్‌కి మంత్రుల స్థాయి అనేది అనవసరమని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.

# మెదక్ జిల్లా యోగాసన క్రీడాకారుల ఎంపికలు

కోచ్ కర్ణం గణేష్ రవికుమార్





**హైదరాబాద్ పెన్ పవర్:**మెదక్ జిల్లా స్థాయి సబ్ జూనియర్,జూనియర్, సీనియర్,సీనియర్ ఏ ,సీనియర్ బి, సీనియర్ సి బాల,బాలికలు మహిళలు,పురుషుల విభాగలలో యోగాసన క్రీడాకారుల ఎంపికలు

మెదక్ జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వచ్చే నెల 2వ తేదీ ఆగస్టు శనివారం రోజున పాలిటెక్నిక్ కళాశాలలో (వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రక్కన)సబ్ - జూనియర్,జూనియర్ - సీనియర్,సీనియర్ ఏ,సీనియర్ బి,సీనియర్ సి విభాగాలలో యోగాసన క్రీడాకారుల సెలక్షన్ (పోటీలు) నిర్వహించబడుతున్నట్లు జిల్లా అధ్యక్షులు కరణం గణేష్ రవికుమార్, ప్రధాన కార్యదర్శి మేడ భుజగేందర్ రెడ్డి తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే వారు 2వ తేదీ ఉదయం 8 గంటల వరకు రిపోర్ట్ చేయవలెను.

ఈ క్రీడాకారుల ఎంపికలు క్రింది వయో విభాగాల్లో జరుగుతాయి:


10 - 14 సంవత్సరాలు

14 - 18 సంవత్సరాలు

బాల,బాలికలు

## కేంద్ర ప్రభుత్వ పెండింగ్ నోటరీలను వెంటనే బర్తీ చేయలి.

- ఐ.యల్.పి.ఏ.




**హైదరాబాద్ పెన్ పవర్:**కేంద్ర ప్రభుత్వం 2021 లో ఇచ్చిన కేంద్ర ప్రభుత్వ నోటరీ నోటిఫికేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రం లో దరఖాస్తు చేసియున్న 1900 మంది న్యాయ వాదులను వెంటనే నోటరీలుగా నియామకం చేయలని, గత నాలుగు సంవత్సరాలుగా ఈ సమస్య పరిష్కారం కావడం లేదు అని, కేంద్ర ప్రభుత్వ న్యాయ శాఖ భాధ్యులతో ఈ విషయం పై చర్చించి పెండింగ్ లో ఉన్న నోటరీలను వెంటనే భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, కొత్త నోటరీ నోటిఫికేషన్ విడుదల కు కృషి చేయాలని ఐ. యల్. పి. ఏ. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు యన్. రాంచంద్రర్ రావు కు ఐ.యల్.పి.ఏ జిల్లా కన్వీనర్ జనపరెడ్డి గోపి కృష్ణ వినతిపత్రం అందజేశారు. కొత్తగూడెం బార్ అసోసియేషన్ లైబ్రరీ హల్ లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న రామచంద్ర రావు కు ఐ.యల్. పి.ఏ జిల్లా కమిటీ కమిటీ కన్వీనర్ జనపరెడ్డి గోపి కృష్ణ, సుంకర భానుప్రియ, మహమ్మద్ సాదిక్ పాషా, యన్. ఉషారాణి, వడ్లకొండ హరి, దేవేంద్ర వర ప్రసాద్, అంకుష్ పాష, వి.రాజేశ్వరరావు, తదితరులు వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన రామచంద్రరావు సమస్య పరిష్కారం కోసం తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారని జనపరెడ్డి గోపి కృష్ణ తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కేంచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి



**హైదరాబాద్ పెన్ పవర్:**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం
పల్లెర్ల గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన గాదె లక్ష్మమ్మ అకాల మరణం చెందారు.మరణ వార్త తెలుసుకున్న కేఎచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం అ సహాయాన్ని వారి కుటుంబానికి పల్లెర్ల బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో 5000 రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మేడి రామలక్ష్మయ్య,దశరథ, నగేష్,నరేష్,ఎల్లేశ్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆర్టిఐ అమలుపై రాష్ట్ర కమిషనర్ల పర్యటన.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



**హైదరాబాద్ పెన్ పవర్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) అమలు పరిస్థితిని సమీక్షించేందుకు రాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్లు పి.వి. శ్రీనివాసరావు, దేశాల భూపాల్ మరియు బోరెడ్డి అయోధ్య రెడ్డి జిల్లా పర్యటన చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.
ఈ రెండు రోజుల పర్యటనలో భాగంగా, జూలై 31 (గురువారం) ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు అన్ని శాఖల ప్రజా సమాచార అధికారులు (పి ఎల్ ఓ లు) మరియు అప్పిలేట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించబడుతుందని, అలాగే మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు అప్పీలు దారుల తో విచారణ కలెక్టర్ పేర్కొన్నారు.
ఆగస్టు 1 (శుక్రవారం) ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు మరో విడత ఆర్టీఐ అప్పీల్ విచారణలు జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించబడతాయని వివరించారు.
ఈ సందర్భంగా, అన్ని శాఖల పి ఐ ఓ లు మరియు అప్పిలేట్ అధికారులు 6(1) కింద దాఖలైన ఆర్టీఐ దరఖాస్తుల రసీదులు, ప్రశ్నలు, సమాధానాలు, అవసరమైన పాయింట్‌వారీ కౌంటర్ సమాచారంతో విచారణలకు తప్పకుండా హాజరుకావలసినదిగా కలెక్టర్ ఆదేశించారు. అన్ని విభాగాల పి ఐ ఓలు మరియు ఏ ఏ లు ఇంటరాక్షన్ సెషన్‌కు తప్పని సరిగా హాజరుకావాలని సూచించారు.
సమాచార హక్కు చట్టం అమలులో పారదర్శకత పెంపొందించడంలో భాగంగా, ప్రతి కార్యాలయంలో ఆర్టీఐ బోర్డులను మార్గదర్శకాల ప్రకారం నవీకరించి, ప్రదర్శించాలనీ, ఇందుకు తగిన చర్యలు వెంటనే చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా రత్నకుమార్.



- జిల్లాలో స్టాఫ్ రిపోర్టర్ల సమావేశంలో ఎన్నిక.
- జిల్లా నలుమూలల నుండి పాల్గొన్న జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు.

**హైదరాబాద్ పెన్ పవర్:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా రత్న కుమార్ ఎన్నిక. చుంచుపల్లి మండలం సిపిఐ కార్యాలయం లో బుధవారం జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా అక్కారపు రత్న కుమార్ ను జిల్లా ప్రెస్ క్లబ్ కార్యదర్శిగా ముత్యాల రాజేష్, జిల్లా ప్రెస్ క్లబ్ కోశాధికారిగా భూక్యా సాయి కౌశిక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఏర్పాటు చేయబడిన కొత్తగూడెం ప్రెస్ క్లబ్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వివిధ పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ జిల్లా స్టాపర్లు పాల్గొన్నారు. పత్రికేయ రంగం అనేది ఈ సమాజంలో నాలుగవ స్తంభంగా ఉందని సమాజంలో జరిగే అన్యాయాలు పై అనునిత్యం కలం గలమై తన గొంతు ఎత్తుతుందని ఎంతటి అన్యాయల పైన పోరాడే హక్కు నైతిక విలువలు గౌరవం ప్రాధాన్యత పాత్రికేయాయులకే ఉందని ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన రత్నకుమార్ అన్నారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం సిపిఐ పార్టీ ఆఫీస్ లో జరిగిన జిల్లాస్థాయి స్టాఫ్ రిపోర్టుల సమావేశంలో పాత్రికేయ మిత్రులు పలు అంశాల పై సుదీర్ఘ చర్చలు జరిపారు. ఈ సమావేశం లో నూతనంగా ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేయాలని పాత్రికేయులు ఎదురవుతున్న ఇబ్బందుల పై ఎలా స్పందించాలో నైతిక విలువలు కూడిన ఈ సమాజంలో పాత్రికేయుల విలువలు ప్రాధాన్యతల పై చర్చించి పలు అంశాల పై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా అక్కరపు రత్న కుమారు ని జిల్లా ప్రెస్ క్లబ్ సెక్రటరీగా ముత్యాల రాజేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వివిధ పత్రికలలో జిల్లా స్థాయి రిపోర్టర్లు సందీప్, సుధీర్, కత్తి బాలకృష్ణ, జక్కుల పాల్గొన, సతీష్, వాసు, శ్రీమన్నారాయణ, ప్రవీణ్, పోలయ్య, నవీన్, కనకరావు, శ్రీనివాస్, సత్యనారాయణ తదితర స్టాఫ్ రిపోర్టర్లు పాల్గొన్నారు.

## సుజాతనగర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.




**హైదరాబాద్ పెన్ పవర్:**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సుజాత నగర్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలపై నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో లోని ప్రజలకు అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొబెషనరీ ఎస్ఐ ఉమ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్నాథపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్..



**హైదరాబాద్ పెన్ పవర్:** పాల్వంచ మండలంలోని జగన్నాథపురం గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలు ఓపీ, రిజిస్ట్రేషన్ కౌంటర్, ల్యాబ్, ఇన్‌పేషెంట్ వార్డు, వ్యాక్సినేషన్ గదులను పరిశీలించారు.

అనంతరం ఆసుపత్రిలో విధుల్లో ఉన్న మెడికల్ ఆఫీసర్‌తో పాటు ఇతర సిబ్బంది హాజరును పరిశీలించి, విధి నిర్వహణ పట్ల అలసత్వం ప్రదర్శించకుండా ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులను పర్యవేక్షిస్తూ , వారికి అందుబాటులో ఉన్న మందుల గురించి తెలుసుకున్నారు. రోగులతో ప్రత్యక్షంగా మట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, వైద్యులు అందుబాటులో ఉంటున్నారా? మందులు ఇస్తున్నారా? అని అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పట్ల అత్యంత ప్రాధాన్యం ఇస్తుంది అని, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధుల్లో నిబద్ధత చూపాలని ఆదేశించారు. అన్ని రకాల అవసరమైన మందులు, వ్యాక్సిన్లు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా స్టాక్ పూర్తయ్యేలోపే ముందుగానే ఇండెంట్ చేసి తెప్పించుకోవాలని సూచించారు. ఎక్స్‌పైర్ అయ్యే ఔషధాలపై అప్రమత్తంగా ఉండాలని, అవి ఆసుపత్రిలో నిల్వ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా వర్షాకాలం నేపథ్యంలో డెంగ్యూ, వైరల్ ఫీవర్ల చికిత్సకు అవసరమైన మందులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచాలని సూచించారు. గర్భిణీల వివరాలు నిబంధనల ప్రకారం ఆన్లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా, ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రికి వచ్చే రోగులకు వర్షాకాలం లో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ తనిఖీలో కలెక్టర్ వెంట డాక్టర్ రాజు, సిబ్బంది మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ముంచుకొస్తున్నా మేల్కొనని కాంగ్రెస్ పాలకులు......!.



- **రామయ్యను ముంచుతూ దొంగ దండాలు పెడుతున్న బిజెపి నాయకులు.**
- **కుప్పకూలిన రిటర్నింగ్ వాల్ ని సందర్శించే తీరికలేని ప్రజాప్రతినిధులు.**
- **ముంపు పై స్పందించకుంటే కాంగ్రెస్ బిజెపి పార్టీలకు గుణపాఠం తప్పదు.**
- **సిపిఐఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు.**
- **సిపిఐ ఎం ఆధ్వర్యంలో ముంపు ప్రాంతాల అధ్యయన యాత్ర.**

**హైదరాబాద్ పెన్ పవర్:**ఓవైపు ముంపు ముంచుకొస్తున్నా కాంగ్రెస్ పాలకులు మేల్కోనకుండా మీనమేషాలు లెక్కపెట్టడం సరైనది కాదని పోలవరం ప్రాజెక్టుతో భద్రాచలానికి వచ్చే ముంపుపై అఖిలపక్షాన్ని కలుపుకొని కార్యచరణ రూపొందించాలని, ఓవైపు భద్రాద్రి రామయ్యను ముంచుతూ మరోవైపు దొంగ దండాలు పెడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ముందు ఐదు పంచాయతీల ను తెలంగాణలో కలిపి రామయ్య భూములకు శాశ్విత పరిష్కారం చూపాలని సిపిఐఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు హితవు పలికారు. బుధవారం సిపిఐ ఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కరకట్టరక్షణ,పోలవరం ముంపు అధ్యయన యాత్రలో మచ్చ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. కరకట్ట రక్షణ గోడ కూలి నెలరోజులవుతున్న తాజా మాజీ ఎమ్మెల్యేలు గాని ఎంపీ మంత్రులు గాని సందర్శించకుండా పదవుల కోసం కొట్టుకోవడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. పట్టణంలోని శివారు కాలనీలకు ముంపు ప్రమాదం ముంచుకొస్తున్న స్పందన లేని ప్రజాప్రతినిధులు మనకు అవసరమా అని ప్రశ్నించారు.

**ఓవైపు ముంచుతూ మరోవైపు దొంగ దండాలు పెడుతున్న బిజెపి నాయకులు.....**

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఓవైపు పోలవరంతో భద్రాద్రి రామయ్యను ముంచుతూ మరోవైపు దొంగ దండాలు పెడుతూ మోసకారి పర్యటన మానుకోవాలని హెచ్చరించారు. ఐదు పంచాయతీలను భద్రాచలం లో కలపడం ద్వారా రామయ్య భూములకు శాశ్వత పరిష్కారం దక్కుతుందన్న విషయం తెలిసినప్పటికీ విభజన పేరుతో చిచ్చురేపి ఇప్పుడు రామయ్య భూములపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మొసలి కన్నీరు కార్చితే ఇక్కడ ప్రజలు నమ్మరని స్పష్టం చేశారు.

పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలానికి కలిగే ముంపుకి కాంగ్రెస్, బిజెపి పార్టీలే బాధ్యత వహించాలని కరకట్ట పునర్ నిర్మాణంలో నిర్లక్ష్యం వహిస్తున్న ఆయా పార్టీలకు ఇక్కడి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. రాష్ట్రంలో 9 ఏళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ సైతం భద్రాచలానికి తీవ్ర అన్యాయం చేసిందని కరకట్ట నిర్మాణానికి 2000 కోట్ల నిధులు కేటాయిస్తామని కెసిఆర్ ఇక్కడ ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. భద్రాద్రి రామయ్య తో పాటు ఇక్కడ ప్రజలను ముంచే పాపం కాంగ్రెస్ బిజెపి టిఆర్ఎస్ పార్టీలకు తప్పక తగులుతుందని మచ్చ స్పష్టం చేశారు. సిపిఐ ఎం ఆధ్వర్యంలో ముంపు అధ్యయన యాత్ర పేరుతో కుప్పకూలిన రక్షణ గోడ నుండి సుభాష్ నగర్ ప్రాంతం వరకు పర్యటన నిర్వహించి లోతట్టు ప్రాంత ప్రజలతో మమేకమై వారి సమస్యలను చర్చించామని అన్నారు. వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కరకట్ట పునర్ నిర్మాణ పనులు చేపట్టకపోతే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నామని సుభాష్ నగర్ కాలనీ వద్ద నిర్మిస్తున్న కరకట్ట పనులు వేగవంతంగా పూర్తి చేయాలని లేని పక్షంలో ఆగస్టులో గోదావరి వరద రూపంలో పెనుప్రమాదం సంభవించే అవకాశం ఉందని దానికి కాంగ్రెస్ బిజెపి పాలకులే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ అధ్యయన యాత్ర ప్రారంభ సభకు పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షత వహించగా రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు పారిల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు నాదెండ్ల లీలావతి, ఉస్తేల జ్యోతి, బెల్లంకొండ కుసుమ, నకిరేకంటి నాగరాజు, ధనకొండ రాఘవయ్య, జీవనజ్యోతి,చాట్ల శ్రీనివాసరావు అజయ్ కుమార్, కుంజా శ్రీనివాస్,సంద్ర భూపేంద్ర, డివైఎఫ్ఐ అధ్యక్షులు దారిశెట్టి సతీష్ బాబు, మాజీ డివైఎఫ్ఐ నాయకులు అన్నం వెంకట్ యాత్రకు సంఘీభావం తెలిపారు. శాఖ కార్యదర్శులు గోవర్ధన్ ఝాన్సీ, డి రామకృష్ణ,పుణ్యావతి,రమణ నాయకులు నాగలక్ష్మి,వెంకట్ చక్రి సూరమ్మ గణపతమ్మ ఎస్ఎఫ్ఐ నాయకులు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు...

# పర్యావరణాన్ని కాపాడుకుందాం.

- **చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా సంస్థ చేస్తున్న కృషిని స్వాగతిస్తున్నాం.**
- **మిలియన్ మొక్కల లక్ష్యాన్ని సంస్థ నిర్దేశించుకోవడం అభినందనీయం.**
- **సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.**
- **ఎస్ సి బి నగర్-మోడ్రన్ ఇక్రా పాఠశాలలో కోటి మొక్కల నాటే ప్రక్రియని ప్రారంభించిన సాబీర్ పాషా.**



**హైదరాబాద్ పెన్ పవర్:** పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అందుకు మొక్కలు విరివిగా నాటడం వల్ల ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవచ్చని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని ఎస్ సి బి నగర్ మోడ్రన్ ఇక్రా పాఠశాలలో చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా సంస్థ చేపట్టిన మిలియన్మొక్కల పంపిణి కార్యక్రమాన్ని బుధవారం సాబీర్ పాషా ప్రారంభించి మాట్లాడారు. వాతావరణం లో వస్తున్న పెను మార్పులకు కారణం సమతుల్యత లోపించడమే నన్నారు. జీవకోటి మనుగడకు మొక్కలు ప్రధానమని ప్రతి ఒక్కరు మొక్కలను నాటడంతోపాటు పరిరక్షించాలని సూచించారు. చిల్డ్రన్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా సంస్థ మిలియన్ మొక్కలు పంపేందుకు, నాటేందుకు నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని ఈ సంస్థను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో చంద్రగిరి శ్రీనివాసరావు, ఎస్ కె ఫహీమ్, ప్రిన్సిపాల్ బాసిత్, మొక్కల వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు సబ్ జైలును సందర్శించిన జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**బుధవారం ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ఇల్లందు సబ్ జైలును సందర్శించినారు. అనంతరం పలు రికార్డులు పరిశీలించినారు, ఖైదీలకు మెనూ ప్రకారం సదుపాయాలు అందుతున్నాయో లేవో వారిని అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉన్నందున పరిశుభ్రత పాటించాలని ఖైదీలకు సూచనలు చేశారు ,ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు ఫ్రీ లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా న్యాయవాదిని నియమిస్తాము అని ఈ సందర్భంగా వారు తెలిపినారు. ఈ కార్యక్రమంలో జడ్జి గారితో పాటు సబ్ జైల్ సూపర్డెంట్ ఎన్. చంద్రశేఖర్, హెడ్ వార్డెన్ భుజరంగరాజు సబ్ జైల్ సిబ్బంది కె. శ్రీనివాస్ , భాస్కర్, లీగల్ ఎయిడ్ న్యాయవాద , కీర్తి కార్తీక్ , కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాసిరెడ్డి మురళిని ఘనంగా సన్మానించిన జిల్లా ప్రెస్ క్లబ్.

- జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వాసిరెడ్డి మురళి.




**హైదరాబాద్ పెన్ పవర్:**చుంచుపల్లి మండలం సిపిఐ ఆఫీస్ నందు సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా చుంచుపల్లి మండల కార్యదర్శిగా నియమితులైన వాసిరెడ్డి మురళి కి ఘనమైన సన్మానం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వాసిరెడ్డి మురళి మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా సిపిఐ పార్టీకి మా కుటుంబానికి అనుబంధం ఉంది సిపిఐ పార్టీ కి సేవలందిస్తున్న దానిని గుర్తించి సిపిఐ పార్టీ అశ్వరావుపేటలో జరిగిన జిల్లా మూడో మహాసభలో ఏకగ్రీవంగా చుంచుపల్లి మండల కార్యదర్శిగా సిపిఐ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాకు కృతజ్ఞతలు తెలియజేసిన చుంచుపల్లి సిపిఐ మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళి. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్న కుమార్ మాట్లాడుతూ వాసిరెడ్డి మురళిని జిల్లా కార్యవర్గ సభ్యులుగా చుంచుపల్లి మండల కార్యదర్శిగా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన అందరిని చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరించే మనసున్న మనిషి అని అటువంటి వ్యక్తికి మరల రాబోవు రోజుల్లో సిపిఐ పార్టీలో ఉన్నత పదవులు అధిరోహించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రత్నకుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రత్నకుమార్ జిల్లా ప్రెస్ క్లబ్ సెక్రటరీ ముత్యాల రాజేష్, జిల్లా ప్రెస్ క్లబ్ కోశాధికారి భూక్యా సాయి కౌశిక్, సందీప్, సుధీర్, కత్తి బాలకృష్ణ, జక్కుల పాల్గొన, సతీష్, వాసు, శ్రీమన్నారాయణ, ప్రవీణ్, పోలయ్య, నవీన్, కనకరావు, శ్రీనివాస్, సత్యనారాయణ, తదితర జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు పాల్గొన్నారు.

## వన్యప్రాణులకు అమర్చిన ఉచ్చులో చిక్కుకున్న పాడి గేదే...!



**హైదరాబాద్ పెన్ పవర్:**అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని అబ్బుగూడెం గ్రామం నందు నివసిస్తున్న కొత్తూరు నరసింహారావు అనే రైతు కు చెందిన పాడి గేదే మూడు రోజుల క్రితం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతానికి మేతమేయుట కు వెళ్ళింది ఈ క్రమంలో అప్పటికే కొందరు వన్యప్రాణులను వేటాడేందుకు ఉచ్చులను అమర్చగా అందులో పాడి గేదే చిక్కుకు పోయింది మూడు రోజులుగా నరసింహారావు కు చెందిన గేదే కోసం గాలిస్తుండగా అటవీ ప్రాంతంలో ఉచ్చులో చిక్కుకున్న గేదే కనిపించింది మూడు రోజులు పాటు ఆ ఉచ్చులో చిక్కుపోయిన గేదే మేత నీరు లేక నిరసించిపోయింది వెంటనే ఆ రైతు పశువైద్యులను సంప్రదించి చికిత్స అందించారు. ఇది ఇలా ఉండగా అటవీ ప్రాంతంలో విచ్చలవిడిగా వేటగాళ్లు ఉచ్చులు పెడుతున్నారని అటవీశాఖ అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# పేదవర్గాలకు ఎర్రజెండానే అండా.

- నిబద్ధతతో పనిచేసేది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలే.
- సేవల ఫలితంగానే సిపిఐకి జనాదరణ.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.
- 30 మంది సిపిఐలో చేరిక.

హైదరాబాద్ పెన్ పవర్:

కొత్తగూడెం : పేదవర్గాలకు ఎర్ర జెండానే భరోసా అని, వారికి ఏ కష్టమొచ్చినా ఆదుకునేది సిపిఐనేనని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కొత్తగూడెం పట్టణ పరిధిలోని గాజులరాజం బస్తి, లక్ష్మీదేవిపల్లికి చెందిన 30 మంది యువకులు బుధవారం సాబీర్ పాషా సమక్షంలో సిపిఐలో చేరారు. దీటి రాజా శ్రీనివాస్, మోడెం మోహన్ రావు, ఎండి అబ్దుల్ రహమాన్, హేమంత్ తదితరుల నాయకత్వంలో పార్టీలో చేరిన యువకులకు ఎర్ర కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ నిబద్ధతతో పనిచేసేది కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలేనన్నారు. ప్రజలకు



అందిస్తున్న సేవల ఫలితంగానే కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐకి రోజురోజుకు జనాదరణ పెరుగుతోందని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కూనంనేని కృషితో నియోజకవర్గం లో అభివృద్ధి శరవేగంగా సాగుతోందని, ప్రజలకు కావాల్సిన మౌలిక అవసరాలను గుర్తించి పనులు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య, పట్టణ నాయకులు ఎండి యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, బత్తుల సురేష్, గడ్డం ప్రభాకర్, గడ్డం సతీష్ బాబు, పల్నాటి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల నిలయంగా ఏఎంసీ కాలనీ.....!



- ఇంటికో జ్వర బాధితులతో వనికి పోతున్న ఏఎంసీ కాలనీ....
- శిధిలవస్థకు చేరుకున్న ప్రభుత్వ పాఠశాల.
- అంగన్వాడి బిల్డింగ్ లేక చిన్నారుల అవస్థలు.
- అధికారులు స్పందించకపోతే ప్రజా ఉద్యమం తప్పదు....
- సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్.
- ఏఎంసీ కాలనీలో సిపిఐఎం ఆధ్వర్యంలో సమస్యల అధ్యయన యాత్ర.

**హైదరాబాద్ పెన్ పవర్:**600 కుటుంబాలు కలిగిన ఏఎంసి కాలనీలో ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతూ సమస్యల నిలయంగా తయారైందని పడకేసిన పారిశుధ్య ప్రభావంతో ఇంటికో జ్వర బాధితుడుతో ఏఎంసీ కాలనీ వనికి పోతుందని గ్రామపంచాయతీ అధికారులు వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏఎంసీ కాలనీలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సిపిఐ ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ ఎం ఆధ్వర్యంలో చేపట్టిన సమస్యల అధ్యయన యాత్ర ఏఎంసి కాలనీలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు పారిశుధ్య సమస్యతో వస్తున్న సమస్యలను సిపిఐఎం బృందం దృష్టికి తీసుకువచ్చారు ఈ సందర్భంగా ఏజే రమేష్ మాట్లాడుతూ ఏఎంసి కాలనీలో ఉన్న విద్యార్థుల కోసం గతంలో సున్నం రాజయ్య హాయంలో యుపిఎస్ పాఠశాలను మంజూరు చేపించి నిర్మిస్తే విద్యార్థులు తక్కువగా ఉన్నారన్న సాకుతో స్కూల్ ని మూసివేసారని అది కూడా శిధిలావస్థకు చేరిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి బిల్డింగ్ లేకపోవడం వల్ల చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ స్థలం కేటాయించిన ఇప్పటివరకు అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణం జరగలేదని వెంటనే అంగన్వాడీ బిల్డింగ్ నిర్మించాలని డిమాండ్ చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద నుండి వస్తున్న వ్యర్థ జలాలు పూర్తిస్థాయిలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్లమీదకి వచ్చి చేరి దోమలు సైర విహారం చేస్తున్నాయని వెంటనే ఈ సమస్య పరిష్కారం కోసం అధికారులు పూనుకోవాలని డిమాండ్ చేశారు. కరకట్ట స్లూ ఈజ్ ల నుండి వచ్చే లీకేజీ వాటర్ తో పాటు లాకులు వేయడంతో నిలిచిపోయే బ్యాక్ వాటర్ తో ఏఎంసీ కాలనీ ముప్పు గురవుతుందని జంబో మోటార్లను ఏర్పాటు చేసి నీటిని తోడే ప్రక్రియను చేపట్టాలని ఆయన కోరారు. ఏఎంసి కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం అధికారులు వెంటనే స్పందించకపోతే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ అధ్యయన యాత్రకు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి అధ్యక్షత వహించగా పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ పట్టణ కమిటీ సభ్యులు పుస్తెల జ్యోతి కుంజ శ్రీనివాస్ శాఖ కార్యదర్శి సీత అజయ్ కుమార్ స్థానిక నాయకులు అల్లాడి సత్యవతి రమాదేవి రాణి అజయ్ తదితరులు పాల్గొన్నారు

## విజయ్ డైరీ మెదక్ నుంచి తరలిపోలేదు, బిఆర్ఎస్ నాయకుల మాటలు అవాస్తవం

బ్లాక్ అధ్యక్షులు హఫీజ్ మొల్సబ్

**హైదరాబాద్ పెన్ పవర్:** మెదక్ నుంచి సంగారెడ్డికి విజయ డైరీ తరలిపోయిందన్న, బిఆర్ఎస్ నాయకులు చేసినటువంటి మాటలులను, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు హఫీజ్ మొల్సబ్ తప్పు పట్టారు , విజయ డైరీ డైరెక్టర్ డిడి రమేష్ తో మాట్లాడి వివరణ కోరగా స్టాఫ్ తక్కువగా ఉన్న కారణంగా ఉమ్మడి జిల్లాలో విధులు నిర్వహించాల్సి వస్తుందని,అంతే తప్ప అని విజయ డైరీ ఎక్కడికి తరలిపోదని ఆయన సమాధానం ఇచ్చారు, గత 45 సంవత్సరాలుగా మెదక్ లో విజయ డైరీ తన సేవలు అందిస్తుందని హఫీజ్ మొల్సబ్ అన్నారు, బిఆర్ఎస్ నాయకులకు అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారని ఆయన మండిపడ్డారు, రాబోయే రోజుల్లో దీన్ని అభివృద్ధి పథకంలో నడిపిస్తామని, ఇంకా పాల ఉత్పత్తి కేంద్రాలను పెంచి పెడతామని, ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో, హఫీజ్ మొల్సబ్ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ మెదక్, మ్యాకల రవి మాజీ కౌన్సిలర్, మహేందర్ రెడ్డి యూత్ కాంగ్రెస్



నాయకులు, కాంగ్రెస్ నాయకులు అశోక్ రెడ్డి, ముజీబ్, దేవులా, గాడి రమేష్ పాల్గొన్నారు.

# ఉక్కు పాదం మోపొద్దు

- కుట్రలు వద్దు హామీలు అమలు చేయండి
- బంజారాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎస్టీ జాబితా నుండి బంజారాలను తొలగించేందుకు కుట్ర
- భద్రాచలం ఎమ్మెల్యేను పార్టీ నుండి సస్పెండ్ చేయాలి
- బంజారా ఎమ్మెల్యేలకు మంత్రి పదవి ఇవ్వలే...
- రేవంత్ సర్కార్ కుట్ర చేస్తున్న కొందరు కాంగ్రెస్ లో బంజారాలు ఉండడం సిగ్గుచేటు

హైదరాబాద్ పెన్ పవర్: బంజారాల సంక్షేమం కోసం పాటు పడాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని లక్ష్మీదేవిపల్లి బిజెపి మండల అధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జరిగిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో గాంధీ నాయక్ మాట్లాడుతూ ఎస్టీ జాబితాలో నుండి బంజారాలను తొలగించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని, దీనిని బంజారాలంతా ఐక్యమై తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. కాంగ్రెస్ కు ఓటేసిన బంజారాలపై భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కేసులు పెట్టించడం విచారకరమన్నారు. కాంగ్రెస్ గెలుపుకు కృషి చేసిన బంజారాలపై కేసులు పెట్టించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావును కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.
ఎన్నికల సమయంలో బంజారాలను ఓటు వేయమని అడిగిన కాంగ్రెస్ అభ్యర్థులు అధికారంలోకి వచ్చిన తర్వాత బంజారాలను విస్మరించడం అత్యంత బాధాకరమన్నారు.
లగచర్ల భూముల విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం బంజారాలపై ఉక్కు పాదం మోపి ప్రయత్నం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. బంజారాలపై కాంగ్రెస్ ఇన్ని కుట్ర చేస్తున్న కొందరు బంజారా కాంగ్రెస్ పెద్దలు, నాయకులు నోరు విప్పకుండా అదే పార్టీలో ఉండడం సిగ్గుచేటు అన్నారు. బంజారాలపై జరుగుతున్న కుట్రలను గమనించి కాంగ్రెసులో ఉన్నవారు. పార్టీని వీడి బయటకు రావాలని సూచించారు.
బంజారాల ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వాలే...
కాంగ్రెస్ లో ఉన్న బంజారాల ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి మాలోత్ గాంధీ నాయక్ విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి బంజారా ఓట్లు ఎంతో కీలకంగా మారాయని ఈ విషయాన్ని గమనించి తమ కులస్తులైన ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు.
లాక్కున్న భూములను వెంటనే ఇవ్వాలి..
లగచర్లలో బంజారాల నుండి లాక్కున్న భూములను వెంటనే తిరిగి వారికి ఇచ్చే విధంగా రేవంత్ సర్కార్ ముందుకు రావాలని డిమాండ్ చేశారు. బంజారాల సంక్షేమం గురించి పాటుపడకుండా వారికి చెందిన భూములను లాక్కోవడం విచారకరమన్నారు. రేవంత్ సర్కార్ భూములను లాక్కోవడం వల్ల వారి జీవనాధారం కుంటు పడిందన్నారు. ఈ విషయాన్ని గమనించి కాంగ్రెస్ ప్రభుత్వం లాక్కున్న భూములను వెంటనే తిరిగి ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.
ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి...
కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని గాంధీ నాయక్ డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలలో ఒకటి రెండు తప్ప మిగతావి అమలు కావడం లేదని అన్నారు. తులం బంగారం, మహిళలకు ప్రతినెల ఇస్తానన్న రూ. 2500 వంటి హామీలు నేటికీ అమలు కావడంలేదని అన్నారు. ఈ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రూ. 2000ల నుంచి రూ.4000లు పెంచుతామన్న పెన్షన్ కూడా ఇవ్వడం లేదని పెంచిన పెన్షన్ తక్షణమే అమలు చేయాలని కోరారు. నిరుద్యోగుల ఉపాధి కొరకు కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో గతంలో మూత పడ్డ పరిశ్రమలను వెంటనే తెరిపించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రేగళ్ల ఏజెన్సీ ప్రాంతంలో మూత పడ్డ రాగి గనుల పరిశ్రమను వెంటనే తెరిపించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని, లేనిపక్షంలో దశలవారి పోరాటాలు నిర్వహిస్తామని బిజెపి మండలాధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్ హెచ్చరించారు.

# విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి-యుఎస్పిసి.



హైదరాబాద్ పెన్ పవర్: సమస్యలతో సతమతమవుతున్న ఉపాధ్యాయులు తమ విధినిర్వహణలను సమర్ధవంతంగా నిర్వర్తించ లేక పోతున్నారని, విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు సంపూర్ణంగా పరిష్కరించి విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 25% నిధులు కేటాయించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పిసి) రాష్ట్ర నాయకులు బి.రాజు, జిల్లా నాయకులు ఎస్.విజయకుమార్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్పిసి) చేపట్టిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 5న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు చేపట్టిన ధర్నాను విజయవంతం చేయడానికి సన్నాహక సమావేశాన్ని టీఎస్ యుటిఎఫ్ కార్యాలయంలో నిర్వహించబడిన సందర్భంగా వారు మాట్లాడుతూ..... తాము అధికారంలోకి వస్తే ప్రజాపాలన అందిస్తామని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామని నినాదాలతో పాటుగా ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సమస్యల పై తమ ఎన్నికల మేనిఫెస్టోలో అనేక హామీలను ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 19 నెలలు గడచినప్పటికి దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ముఖ్యమైన అనేక సమస్యలను పరిష్కరించడంలో మాత్రం తీవ్ర జాప్యాన్ని ప్రదర్శిస్తూ మీనమేషాలు లెక్కిస్తున్నదని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పిసి) రాష్ట్ర నాయకులు బి.రాజు, జిల్లా నాయకులు ఎస్.విజయ్ కుమార్ లు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివక్షకు గురైన విద్యా రంగం, ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఆశించడం జరిగిందని, అందుకు భిన్నంగా గత పాలకులు ప్రతి ఏటా విద్యారంగానికి నిధుల కేటాయింపులను కుదిస్తూ విద్యారంగాన్ని ఉద్దేశపూర్వకంగా పూర్తిగా విధ్వంసానికి గురిచేసిందని, ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పిందని, కొన్ని సంఘాలను అనుయాయులుగా మార్చుకున్నదని, గత ప్రభుత్వం అనుసరించిన విధానాల రూపం మార్చి ప్రస్తుత పాలకులు అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని 206 సంఘాలతో ఏర్పడిన తెలంగాణ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల, పెన్షనర్ల జాయింట్ యాక్షన్ కమిటీ (టి జి ఈ జె ఏ సి ) ఉద్యమ కార్యాచరణ ప్రకటించగానే మంత్రుల, అధికారుల కమిటీలను వేయడం, చర్చల పేరుతో కాలం గడపడం, ప్రతినెలా పెండింగ్ బిల్లుల చెల్లింపులకు 700 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పడం లాంటి ప్రభుత్వ విధానాల వలన ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పోరాట కార్యాచరణను ప్రకటించిందని వారన్నారు. ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, గిరిజన సంక్షేమ, మోడల్ స్కూల్స్ కేజీబీవీ, గురుకుల పాఠశాలల సమస్యలతో పాటుగా ఆయా విద్యా సంస్థలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సుమారు 30 సమస్యలతో మూడు దశల పోరాట కార్యక్రమాన్ని యుఎస్పిసి చేపట్టిందని, మొదటి దశ మండలంలోని తహసిల్దార్లకు మెమోరాండం సమర్పించడం జరిగిందని, రెండో దశ రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో గల కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించి కలెక్టర్లకు వినతి పత్రాన్ని సమర్పించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రామాచారి, టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు కె.శ్రీనివాసరావు టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి బి.ప్రకాష్ రావు, టీఎస్ యుటిఎఫ్ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు టిపిటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎ.రామచంద్, టీఎస్ యుటిఎఫ్ టిపిటిఎఫ్ వివిధ మండలాల బాధ్యులు కె.సైదులు ఆర్. భాష్య, బి.రఘునందన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సేవతోనే గుర్తింపు సంతోషం

- మద్దెల అంటేనే సేవకు చిరునామా
- డాక్టర్ సి.నారాయణరెడ్డి అవార్డు రావడం గర్వకారణం
- మండల విద్యాధికారిణి లీల
- అవార్డు గ్రహీతకు ఘన సన్మానం
- సన్మానంతో మురిసిన మద్దెల శివకుమార్

హైదరాబాద్ పెన్ పవర్: అన్ని రంగాలలో ఆల్ రౌండ్ ప్రతిభను కనపరిచే ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఉపాధ్యాయులోకానికే గర్వ కారణమని సుజాతనగర్ మండల విద్యాధికారిణి లీల పేర్కొన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఇటీవల ప్రతిష్టాత్మక డాక్టర్ సి.నారాయణరెడ్డి సాహిత్య సేవా పురస్కారాన్ని అందుకున్న శుభ సందర్భంగా బుధవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ను విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా విద్యాధికారిణి లీల మాట్లాడుతూ విద్యా రంగంలోనూ సామాజిక సేవా రంగంలోనూ కళా రంగంలోనూ ఆల్ రౌండ్ ప్రతిభను కనబరుస్తూ సామాజిక చైతన్యం కోసం పాటుపడుతూ అవసరత ఉన్నవారికి అన్నివేళలా చేయూతనిస్తున్న మద్దెల సేవలు అభినందనీయం అన్నారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ తో పాటు ఇంకా ఎన్నో జాతీయ రాష్ట్ర అవార్డులు పొంది ఇటీవలనే అత్యంత ప్రతిష్టాత్మకమైన అవార్డును మద్దెల శివకుమార్ అందుకోవడం మామూలు విషయం కాదన్నారు. తెలుగు భాషకు పట్టం కట్టి ప్రాణ ప్రతిష్ట చేసిన కవి రచయిత సాహితీ వేత్త సినీ గీత రచయిత గజల్ పండితుడు తెలుగు యూనివర్సిటీ మాజీ వైస్ చాన్సలర్ పద్మశ్రీ పద్మభూషణ్ జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డాక్టర్ సి.నారాయణ రెడ్డి పేరున ప్రతిష్టాత్మకర డాక్టర్ సినారె సాహిత్య సేవా పురస్కారాన్ని ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఇటీవల హైదరాబాద్లోని రవీంద్రభారతిలో అతిరథ మహారథుల చేతుల మీదుగా తీసుకోవడం మన జిల్లాకే కాకుండా విద్య రంగానికి కూడా గర్వకారణమని సుజాతనగర్ మండల విద్యాధికారిణి లీల ఉద్ఘాటించారు.
సేవ చేయడంలోనే ఆనందం....
తల్లిదండ్రులు మనకు జన్మనిచ్చినప్పుడు వారిని ఆప్యాయంగా చూసుకోవడంతో పాటు ఆపదలో ఉన్న వారికి సేవ చేయడంలోనే ఎంతో ఆనందం ఉందని డాక్టర్ సి.నారాయణ రెడ్డి అవార్డు గ్రహీత సంఘ సేవకుడు ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అన్నారు. తన సేవలను గుర్తించి అనేక అవార్డులను అందజేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమాజంలో ప్రతి ఒక్కరూ సంతోషంగా సమాన ఫలాలను సమాన హక్కులను సమాన స్వాతంత్రాన్ని అనుభవిస్తూ సంతోషంగా గడపాలని భారతరత్న అంబేద్కర్ బాబాసాహెబ్ చెప్పినట్లుగా తాను ఆచరిస్తూ ముందుకు పోతున్నట్లు పేర్కొన్నారు.
అంతేకాకుండా మదర్ తెరిసా చెప్పిన ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్నను అనుసరిస్తూ తనవంతుగా ఇతరులకు సహాయ సహకారాలు అందిస్తున్నానని ఆచార్య డాక్టర్ మద్దెల స్పష్టం చేశారు.
ఈ ఆత్మీయ అభినందన కార్యక్రమంలో సుజాతనగర్ మండల విద్యాశాఖ అధికారిణి లీల, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పూర్ణిమ, సింగభూపాలం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాధవరావు, సుజాతనగర్ కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ రామ్ దాస్, రిసోర్స్ పర్సన్స్ బిక్కులాల్, శ్రీనివాస్, కుమారస్వామి,ఉపాధ్యాయ నాయకులు మంగీలాల్, నరసింహ, భీముడు, నాగమణి, తేజావత్ కమల, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.